## ప్రైవేట్ ఆసుపత్రులను తలదన్నే దిశగా ప్రభుత్వాసుపత్రి



కర్నూలు అర్బన్, ఆగష్టు 29, ప్రభాతవార్త: ప్రభుత్వాసుపత్రి ప్రైవేట్ అసుపత్రులను తలదన్నేదిశగా ఉండాలని జిల్లా కలెక్టరు డా.సృజన పేర్కొన్నారు. ప్రభుత్వ సర్వజన అసుపత్రలో సివిల్ నిర్వహణ పనుల కోసం రూ.3 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈమొత్తా _న్ని రోగులకు సౌకర్యవంతంగా ఉండే పనులకు మాత్రమే ఖర్చుచేయాలని జిల్లా కలెక్టరు ఇంజనీర్లను అదేశించారు. సమావేశం లో కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సంజీవ్‌కుమార్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, అసుపత్రి సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సి పాల్ డా.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర _ంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3 కోట్లను ఇంజనీర్ల కోణంలో కాకుండా రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఖర్చుచేయాలని సూచించారు. అసుపత్రిలోని అయా విభాగాల హెచ్ఓడిలతో మాట్లాడి అత్యవసరమైన పనులు చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద వచ్చే నిధులను ప్రైవేట్ అసుపత్రులకు ధీటుగా ప్రభుత _ అసుపత్రులు కూడ క్లైమ్ చేయాలన్నారు. ఎంపీ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల కింద పనిచేస్తున్న సెక్యూరిటి శానిటేషన్ సిబ్బందికి చట్టపరంగా ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ ఎంతమందికి చెల్లిస్తున్నారు అందుకు సబంధించిన రసీదులు ఇవ్వమని గతంలో చెప్పడం జరిగిందని అయినా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ జనరల్ వార్డుల్లో పెషెంట్లు టాయిలెట్ల నిర్వహణ సరిగా లేదని శుభ్రంగా ఉంచాలన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ఏఎంసిలో లైట్లు, ఏసీలు పనిచేయడం లేదని పెషెంట్స్‌కు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. సమావేశంలో ప్రభుత్వా సుపత్రి సూపరింటెండెంట్, డా.వెంకటరంగా రెడ్డి, డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, డిఎం అండ్‌హెచ్ఓ డా.రామగిడ్డయ్య, డా.సుధాకర్, సిఎస్ఆర్ఎంఓ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


# కర్నూలు । నంద్యాల వార్త

30 ఆగస్టు , 2023 బుధవారం పేజీలు 4


## దేవాలయాల పవిత్రతకు... భంగం కలిగిస్తే అధోగతే..!



- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్

ఆదోని,ఆగష్టు 29,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేవాలయాల పవిత్రతకు భంగం కలిగిస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతీ సేవిధంగా నడుచుకుంటున్నారని అందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్,ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక విబిఎస్ సర్కిల్‌లో టిటిడి దేవాలయ పాలకమండలి నియామకంలో అభ్యంతరాలు తెలియజేస్తూ నిరసన చేపట్టి,హిందువుల ద్వారా సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర _ంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హిందూ దేవాలయాల మీద పెత్తనం చెలాయిస్తూ పాలకమండలి నియామకాల్లో అన్యమతస్తులను నియమించడం సరి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నిరుద్యోగులకు దేవాలయ పాలక మండలిలో పునరావాసం కల్పించడం సరికాదన్నారు. తిరుమల తిరుపతి దేవ స్థాన చైర్మన్ కరుణాకర్‌రెడ్డి అన్యమతస్తుడని ఆయన నాస్తికుడని తెలిసినప్పటికీ చైర్మన్ పదవి ఇవ్వడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. రాష్ట్రంలోని దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లో కూడా ఇదే తంతు కొనసాగుతుందని ఆరోపించారు. ఇక ఆదోని డివిజన్ పరిధిలోని ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో కూడా భక్తులను నిలువుదోపిడీకి గురిచేస్తున్నా పాలక మండలి తమకేమి పట్టనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. మౌలిక వసతుల కల్పనలో కూడా పాలక మండలి ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. వెంటనే టిటిడి పాలక మండలిలో ఉన్న అన్యమతస్తులను, క్రిమినల్ స్వభావం ఉన్న వ్యక్తులను తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు న్యాయవాది లోకేష్ కుమార్,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి ఆచారి, ఉరుకుందుగౌడ్, మునిస్వామి, ముఖేష్, బాలాజీ, దేవేంద్ర, ఉషరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై..సత్యాగ్రహం..నిరసన..!

- ఇసుక మాఫియాతో వేల కోట్లు దోచుకున్న ప్రభుత్వం
- ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ టీడీపీ ఇన్‌చార్జిల ఆరోపణ



2లో

**- ఇసుక పాలసీతో ప్రజల ఇబ్బందులకు గురిచేసిన సీఎం ; ఆదోని టీడీపీ ఇన్‌చార్జి**

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు కొత్త ఇసుక పాలసీ అంటూ ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి రాగానే ఇసుకని దొరక్కుండా చేశాడని ఆదోని టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు ఆరోపించారు.



తాను ఆదోని డివిజన్ పరిధిలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇలాంటివి ఇసుక చోర్యం చూడలేదన్నారు. రైతుల కోసం కష్టపడిన పార్టీ టీడీపీ పార్టీ అని చెప్పారు.

**- నాలుగేళ్లలో అంతా అవినీతిమయం ; ఎమ్మిగనూరు ఇన్‌చార్జి జయనాగేశ్వర్‌రెడ్డి**

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసి అంతా అవినీతిమయంగా మార్చాడని, కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడడం జరిగిందని ఎమ్మిగనూరు ఇన్‌చార్జి జయనాగేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి తారస్థాయికి చేరిందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రరరభుత్వం మేల్కొని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. తర్వాత ఎక్కడికక్కడ ఇసుక రీచ్‌లను నెలకొల్పి ఆయా స్థానిక ఎమ్మెల్యేలు, వైసీపీ నాయకులు ఇసుకను అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తూ భారీగా ప్రజా ధనాన్ని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ వేలాది కోట్లు దోచుకున్న ఏకైక పార్టీ వైసీపీ పార్టీ అని ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ టీడీపీ ఇన్‌చార్జిలు మీనాక్షినాయుడు, తిక్కారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కేఈ శ్యామ్‌బాబు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం కౌతాళం మండలంలోని గుడికంబాలి గ్రామంలో ఇసుక రీచ్ దగ్గర గత నాలుగేళ్లుగా అక్రమ ఇసుక రవాణ జరుగుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా స్థానిక ఇసుక రీచ్‌ల వద్దకు వారు వెళ్లి అక్కడ జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ నిరసన తెలియజేశారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.ఇందులో పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు మీనాక్షినాయుడు, జయనాగేశ్వర్‌రెడ్డి, కేఈ శ్యామ్‌బాబు, పరిశీలకులు శ్రీమతి శివబాల, సబితమ్మ పాల్గొన్నారు.

కౌతాళం, ప్రభాతవార్త ;

## క్రీడలతోనే.. ఉజ్వల భవిష్యత్తు

- కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య

కర్నూలు మున్సి పల్, ఆగష్టు 29, ప్రభాతవార్త: క్రీడలతో కూడ మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డిఎస్ఓ అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్స వం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కర్నూలు ఎంపీ డా. సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కెవి సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోనే కాకుండా క్రీడలతో కూడ మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. జాతీయ క్రీడాదినోత _వం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్చరీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన మేయర్ బి వై రామయ్య జాతీయస్థాయిలో రాణిచిన పి సాయి గీతికకు బహుమతి ప్రధానం చేసిన డా.కెవి సుబ్బారెడ్డి. ఈకార్యక్రమంలో అర్చరీ జిల్లా రెపల్లె సూర్య చంద్ర, ఆర్చరీ జిల్లా కార్యదర్శి కె నాగరత్న మయ్య, అర్చరీ లెవెల్-2 కోచ్ కె వంశీకృష్ణ, అర్చరీ శిక్షకులు భరత్, ఈదుల బాలాజీరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఇసుక మాఫియా బ్లాక్ దందా.. వైసిపి నాయకులే కీలకం..!

: టిడిపి ప్రభుత్వంలో పని కార్మికులకు ఉచితంగా ఇసుక పంపిణి

: టిడిపి అధికారంలోకి వస్తే ఇసుక మాఫీయాకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు



వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పేద వారికి ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడే దుస్తుతి నెలకొనే విదంగా వైసిపి పరిపాలన కొనసాగుతుందని టిడిపి ఇంచార్జీ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. మంగళవారం నియోజకర్గ పరిధిలోని పట్టణ సివారులోని ఆర్‌డిఓ కార్యాలయం వెనుక బాగంలో ప్రభుత్వ ఇసుక డంప్‌ను పరిశీలన చేశారు.

ఆత్మకూరు ఆగష్టు29,ప్రభాతవార్త:

విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక మాపీయా దందాను అరికట్టే విదంగా టిడిపి పార్టీ ఆద్వర్యంలో అని నియోజకవర్గాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులే బ్లాక్ మార్కెట్‌లో ఇసుక మాపీయా దందాను కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఒక వైపు రాష్ట్రంలో గౌండ కూలీ పనులు భవన కార్మికులకు సరైన సమయంలో ఇసుక లేకపోవడంతో వారి పరిస్థితులు రోడ్డున పడే విదంగా ఉన్నాయని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వ హాయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఉచితంగా ఇసుక ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఒక టన్ను ఇసుక కొనుగోలు చేయాలంటే రూ.11వేల పైన చెల్లించుకోక తప్పదని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హాయంలో టను _ ఇసుక అతి తక్కువ ధరలోనే విక్రయాలు జరపడం జరిగిందన్నారు. ఇసుక మాఫీయా దందను అరికట్టడంలో అధికారులు విఫలమైయ్యారని ఎద్దెవ చేశారు. రాబోయో ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇసుక పంపిణి చేసేందుకు తెలుగుదేశం పార్టీ సిద్దంగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక మాఫీయా దందపై ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. ఎంఎల్ఏ అనుచరులే ఇసుక మాఫీయా దందాలో కీలకంగా వ్యాపారులు కొనసాగిస్తున్నారని మీడియా ముందు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, రాజారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యాక్షులు పుల్లారెడ్డి, మాజీ ఎంపిటిసిలు శ్రీనివాసులు, లింగస్వామి, నాగుర్‌ఖాన్, పస్పిల్ మున్నా, నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ నాయకులు కలిముల్లా, బాపనంతాపురం సర్పంచ్ మహేష్, మాజీ సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలు



- గోపూజ,అశ్వపూజ,జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలు ప్రారంభం
- ధ్వజారోహనంతో ఉత్సవాలకు అంకురార్పణ
- బృందావనానికి ప్రత్యేక పూజలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- డిఎస్‌పి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు





మంత్రాలయం, ఆగస్టు 29, ప్రభాతవార్త:

దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత _వాలు శ్రీమఠంలో మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ధ్వజారోహనంతో ఈ ఉత _వాలను ప్రారంభించారు.ఈ ఉత్స వాలలో భాగంగా ధ్వజా రోహనంతో పాటు గోపూజ, అశ్వపూజ, ధాన్యపూజ, లక్ష్మీపూజ,శ్రీమఠం పరిపాలనా భవనాల పూజలు తదితర పూజలతో పీఠాధిపతి ఈ ఉత _వాలకు అంకురార్పణ చేశారు.ఈ ఉత్స వాలు మొదటి రోజులో భాగంగా స్వామివారికి వేకువ జామునుండే సుప్రభాతసేవ,నిర్మల విసర్జనసేవ, రాయర పాదపూజ. అష్టోదకం, కనకాభిషేకం, పంచామృతాభిషేకం, పల్లకిసేవ, ఊంజల్‌సేవ,మూలరాముల పూజలు చేశారు. అదేవిధంగా ప్రార్థనోత _వం, ప్రభోత్స వం, ధాన్యో త్సవం తదితర పూజలు నిర్వహించారు. ప్రవచనాలలో భాగంగా ప్రవచన మంటపంలో మక్తల్‌పట్టణానికి చెందిన విద్వాన్ రాఘవేంద్రాచార్ చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది.అనంతరం స్వామివారిని చెక్క,వెండి, స్వర్ణ రథోత్స వాలపై ఉంచి అశేష భక్తులమధ్య ఊరేగించారు.

**అలరించిన సాంంస్కృతిక కార్యక్రమాలు:**

శ్రీ రాఘవేంద్రస్వా _మి 352వ _సప్త రాత్రోత _వాలలో భాగంగా శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.రాయచూరు పట్టణానికి చెందిన విద్వాన్ హొల్లుండి గుండాచార్ చేసిన దాసవాణి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.అలాగే అనంతపురం పట్టణానికి చెందిన శ్రీ సాయినృత్య శిక్షణాలయం వారు చేసిన కూచిపూడి నృత్యం అలరించింది.డిఎస్పి సీతారామయ్య,సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండిత కేసరి రాజా ఎస్ గిరియచార్,ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్ జోషి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి,ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అక్కడ కర్రలు ఇచ్చారు.. ఇక్కడ రాళ్లు పట్టిస్తారా..!

- కుక్కలు దాడి చేస్తున్నా పట్టించుకొని కమీషనర్
- త్వరలో అవినీతి చిట్టా మొత్తం బట్టబయలు చేయిస్తాం..!
- అధికార పార్టీ కండువా కప్పుకో అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన బివి



ఎమ్మిగనూరు , ఆగష్టు 29 ప్రభాతవార్త:

ఎమ్మిగనూరు పట్టణంలో ఎక్కడ చూసినా రోడ్లకు అడ్డంగా పశువులు, కుక్కలు స్వైర విహారం చేస్తూ చిన్నారులు, పాదచారులపై దాడులు చేస్తున్నా మునిసిపల్ కమీషనర్ గంగిరెడ్డి నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడని, మునిసిపల్ కమీషనర్ గంగిరెడ్డి పాలన మరచి వైసిపి తొత్తుగా వ్యవహరిస్తూ, రాజకీయాలు చేస్తున్నాడని ఒకవేళ కమీషనర్ గంగిరెడ్డికి పార్టీ అంటే మక్కువ ఉంటే అధికార పార్టీ కండువా కప్పుకోని కౌన్సిలర్‌గా పోటీ చేయాలంటూ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి మునిసిపల్ కమీషనర్ గంగిరెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డు నందు సోమవారం రోజున కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి బోయ పార సంగీతను ఎమ్మిగనూరు పట్టణ టిడిపి నాయకులతో కలిసి పరామర్శించి చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో పులులు వస్తే కర్రలు పట్టిస్తున్నారు.. ఎమ్మిగనూరులో కుక్కలు వస్తే రాళ్లు పట్టిస్తారా..? అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో కుక్కలను కూడా నివారించలేని చేతకాని మునిసిపల్ కమీషనర్ గంగిరెడ్డి అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మూగజీవాలను చంపమని చెప్పడం లేదని, వాటిని పట్టుకొని తగిన చర్యలు తీసుకొని పట్టణ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నామని పేర్కొన్నారు. గ్రేడ్-1 మునిసిపాలిటీని అవినీతి మునిసిపాలిటీగా మార్చి ప్రస్తుతం కుక్కలను కూడా నియంత్రించలేని దయనీయ స్థితికి ఎమ్మిగనూరు మునిసిపాలిటీని దిగజార్చిన ఘనత వైసిపి నాయకులు, మునిసిపల్ అధికారులకు దక్కిందని వాపోయారు. కమీషనర్ ఛాంబర్‌ను రియల్ ఎస్టేట్ దందాలు, వ్యాపారాలకు అడ్డాగా మార్చారని మండిపడ్డారు. మునిసిపల్ కమీషనర్ గంగిరెడ్డి రాబోవు రోజుల్లో ఎక్కడ ఉన్నా ఆయన అవినీతి చిట్టా మొత్తం బయటకు తీసి తగిన చర్యలు తీసుకునే వరకు నిద్రపోమని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కమీషనర్ గంగిరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. వైసిపి శాసన సభ్యులకు, నాయకులకు మాత్రమే కమీషనర్ కాదు..ఎమ్మిగనూరు పట్టణ ప్రజలందరికీ కూడ కమీషనరే అనే విషయాన్ని గంగిరెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.



## వర్షంకోసం.. అన్నదాతల అవస్థలు..!

- ఎండిపోతున్న పంటలు
- వర్షాకాలంలో ఉక్కపోత
- వర్షంకోసం నదినీటితో పూజలు
- పంటలు చేజారినట్లేనని రైతుల ఆవేదన

పెద్దకడబూరు, ఆగష్టు 29,ప్రభాతవార్త:

ముందస్తు వర్షాలతో ప్రారంభమైన కరీఫ్ సీజన్‌ను చూసి ఇక తమకు తిరుగులేదని రైతులు ఎంతో ఆనందపడ్డారు. రూ.వేలాది పెట్టుబడి పెట్టి తమ పొలాల్లో పంటలు వేశారు. ఇక ఈ ఏడాది తమ దశ తిరిగినట్లేనని రైతులు సంబరపడ్డారు .కానీ వరుణ దేవుడు అన్నదాతలు ఆశించిన స్థాయిలో కనికరం చూపడం లేదు. పంటలు వేసి నెలలు గడుస్తున్నా వర్షాలు రాకపోవడంతో రైతులు కళ్ళల్లో కన్నీరు తిరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వర్షంకోసం ఎదురు చూడడమే తప్ప చినుకు రాకపోవడంతో అన్నదాతల ఆవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఒకపక్క పెరుగుతున్న అప్పులు,మరోపక్క చేజారుతున్న పంటలను చూసి రైతులు కంటతడి పెడుతున్నారు. వరుణదేవుడు కరుణించేనా అంటూ చిరుచిరు ఆశలతో ప్రతిరోజు ఏదోఒక గ్రామంలో రైతులు తుంగభద్ర నది నీటిని తీసుకువచ్చి పూజలు చేస్తున్నారు. కానీ మేఘాలు మాత్రం పైపైకే పోతూ వర్షా _కాలంలో ఉక్కపోత ఎండలు కొడుతుండడం చూసి రైతులు ఆశ్చర్యపోతున్నారు. పెద్దకడబూరు మండలంలో చిన్నకడబూరు,మేకడోణ,గవిగట్టు,పీకలబెట్ట,బాపులదొడ్డి,బసలదొడ్డి,కంబళదిన్నె,జాలవాడి తదితర గ్రామాల్లో పత్తి,వేరుశనగ.సజ్జ పంటలు ఎండిపోతున్నాయి.అక్కడక్కడ చిరుజల్లులు పడినా అవి పంటలకు సరిపోక గాలిలో ఆవిరై పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా వరుణదేవుడు కరుణించి వర్షా _లు కురిస్తే కొంతమేరకైనా పంటలు తమ ఇంటికి వస్తాయని రైతులు అభిప్రాయపడుతున్నారు.

## దారుణ హత్య..!



: పాత కక్షలతో దాడి

: హతుడు ప్యాపిలి మండల వాసి

డోన్ ఆగష్టు 29 ప్రభాతవార్త :

డోన్ పట్టణ ప్రజలు సుదీర్ఘకాలం తర్వాత దారుణమైన హత్య వార్తను వినాల్సి వచ్చింది.పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ప్యాపిలి మండలం చంద్రపల్లి కు చెందిన లక్ష్మన్న పై దాడి చేసి వేటకొడవలతో అతి దారుణంగా మూకుమ్మడిగా దాడి చేసి-ాయపరిచారు. తీవ్ర గాయాలకు గురైన లక్ష్మన్నను పోలీసులు డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం పరిస్థితి తీవ్రంగా ఒడడంతో కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కర్నూల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డోన్ పోలీసులు మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ధ్రువీకరించారు అతడు చెందిన లక్ష్మన్న గతంలో హత్యకు సంబంధించిన కేసులో నిందితుడని ఇతనికి గ్రామంలో తాత కక్షలు ఉన్నట్లు ఆ ఉద్దేశంతోనే అతనిపై వేటకుడవలతో దాడి చేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హత్య నేరం కింద కేసు నమోదు చేసి చేస్తున్నట్లు డోన్ పట్టణ పోలీసులు తెలిపారు అత్యకు సంబంధించిన కారణాలు పూర్వపరాలు తెలియాల్సి ఉంది.

# ఇసుక అక్రమ రవాణాపై.. సత్యాగ్రహం.. నిరసన..!

(తరువాయి)

**– ఇసుక రీచ్ కాంట్రాక్టు ముగిసినా పట్టించుకోవడం లేదు ; పత్తికొండ టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యామ్‌బాబు**

గుడికంబాలిలో ఇసుక రీచ్ కాంట్రాక్టు గడువు ముగుస్తున్నా అక్రమంగా ఇసుక రవాణణ జరుగుతోందని, దీంతో ప్రజాధనం దోపిడీకి గురి కావడమే కాకుండా ప్రజలను ఇసుక అనేది దొరక్కుండా చేస్తున్నారని పత్తికొండ టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యామ్‌బాబు ఆరోపించారు. ఇలాంటి విధానాలపై సీఎం వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి.

**– ప్రజల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం ; మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి**

ఇసుక ధరలను విపరీతంగా పెంచేసి వైసీపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తుందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆరోపించారు. ప్రతిసారీ పథకంపై బటన్ నొక్కుతూ ప్రజల పీకలు నొక్కుతున్నారని ఆరోపించారు. అలాగే ఈసారి టీడీపీ పార్టీ అధికారంలోకి రాగానే మునుపటిలాగే అందరికీ సరళంగా ఇసుక దొరికే విధానాన్ని కొనసాగిస్తామన్నారు. అనంతరం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమని, ప్రజల కష్టాలు తీరుతాయని చెప్పారు. ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, తెలుగు యువత కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్పగౌడ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొత్రేష్గౌడ్, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, మహాదేవ్, భరద్వాజ్‌శెట్టి, విజయరామి రెడ్డి, కృష్ణారెడ్డి, టిప్పుసుల్తాన్, అబ్దుల్‌సాబ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు.

# 'బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం ..'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 29, ప్రభాతవార్త :** బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టరిత్యా నేరమని కొలిమిగుండ్ల మండల తహశీల్దార్ ధోనీ ఆల్‌ఫ్రేడ్, ఎస్ఐ రమేష్‌రెడ్డి పెర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని కస్తూరిభా గాంధీ విద్యాలయంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, నష్టాల గురించి అధికారులు వివరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రం డా.రాజ్‌కుమార్, కస్తూరిభా ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించండి

## - సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

**ఆత్మకూరు ఆగష్టు29,ప్రభాతవార్త:** చిన్న పిల్లలకు విద్యా దశ నుంచే న్యాయమైన చట్టాలపై అవగాహన కల్పించడంలో విద్యాశాఖ అధికారులు మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు ముందుండాలని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని నేషనల్ లిగల్ సర్వీసెస్ 2015లో అమలు చేసిన పిల్లల స్నేహ పూర్వక న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమంను కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు ముందుండాలని తెలిపారు. పిల్లలకు మంచి, చెడుపై అంశంపై అవగాహన కల్పించడంలో ముందు ఉన్నప్పుడే చట్టాల యొక్క విలువలు తెలుసుకుంటారని చెప్పారు. విద్యార్థుల్లో కొందరికి లైంగిక దాడులను ఎలా అరికట్టాలో వారికి తెలియజేయాలని తెలిపారు. న్యాయ స్థాన చట్టాలపై ఉన్న చదువులను విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పాఠశాలలో తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఎస్ఐ క్రిష్ణమూర్తి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సూర్యకుమారి, ఆత్మకూరు ఎంఈఓ జానకిరాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవ

**గడివేముల, ఆగష్టు29, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషష దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు క్రీడలు అంటే గెలుపు ఓటమి కాదు కొందరి జీవితాలు కొందరికి జీవనాధాలు అని చాటి చెప్పారు. అలాగే అమ్మతో అనుబంధం తెలుగుభాషతో అనుబంధం జీవితాంతం ఉంటాయని, ఉగ్గుపాల భాష అమ్మ ప్రేమ మాదిరి స్వచ్ఛమైన భాష, అమృతం కన్నా తీయనైనదని అందమైన మన తెలుగు భాష అని పలువురు వక్తలు తెలియజేశారు. ఫ్లకార్డు ద్వారా చక్కగా వారి భావాలను తెలియజేస్తూ గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలతో అలంకరించి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ, పీడీ కవిత, ఆదిశేషమ్మ, నగరి శ్రీనివాసులు, ప్రతాప్‌రెడ్డి, మల్లికార్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

**– రవీంద్రభారతి హైస్కూల్‌లో.....** గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగుభాషష దినోత్సవం సందర్భంగా గడివేములలోని శ్రీ రవీంద్రభారతి హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడు చింతల వంశీకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ విశేషాలు, విశిష్టత గొప్పతనం గురించి తెలుగుభాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు రఘు, ప్రభాకర్, సిద్ధార్థ రాజ్, సుబ్బరాయుడు, జ్యోతి, సావిత్రి, పద్మజ, మధుమతి పాల్గొన్నారు.

# పెన్‌డౌన్‌ను విజయవంతం చేయాలి

**ప్యాపిలి ఆగష్టు29(ప్రభాతవార్త):** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద చేపడుతున్న పెన్‌డౌన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్యుమెంట్ రైటర్ మణికంఠ కోరారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు డాక్యుమెంట్ రైటర్లు రాసిన దస్తావేజులను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అనుమతి ఇచ్చేవారని పేర్కొన్నారు. అయితే సెప్టెంబరు 5 నుండి 15 వరకు రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు రాసిన దస్తావేజులను స్వీకరించకుండ ప్రైమ్ రిజిస్ట్రేషన్-2వో పద్ధతిలో రిజిస్ట్రేషన్లు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 30, 31లలో రాష్ట్ర వ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు పెన్‌డౌన్‌ను పాటిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ప్యాపిలిలో నిర్వహించే పెన్‌డౌన్ కార్యక్రమానికి డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు పాల్గొని విజయవంతం చేయాలని, సెప్టెంబరు 3న నిర్వహించే సమావేశానికి డాక్యుమెంట్ రైటర్లు హాజరుకావాలని కోరారు. రాష్ట్రంలో దస్తావేజు లేఖరుల విన్నపాలను మన్నించి పాలకులు కాపాడాలని కోరారు.

# సర్వసభ్య సమావేశం

**పత్తికొండ,ఆగష్టు29,ప్రభాతవార్త:** పత్తికొండ మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి నారాయణదాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.గత సమావేశంలో సెబ్ డిపార్ట్‌మెంట్,ప్రజాప్రతినిధులు,సీపీఐ ఎంపిటిసి ఈరన్న,దేవనబండ సర్పంచ్ ప్రవీణ గత సర్వసభ్య సమావేశంలో నాటుసారా స్కూల్ పక్కలోనే విక్రయిస్తున్నారని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ మేరకు నాటుసారా విక్రయిస్తున్న వారిని అదుపులోకి వారి పై కేసులు నమోదు చేసినట్లు సెబ్ అధికారులు నివేదిక అందజేశారు.ఎంపిపి నారాయణదాస్ ఇలాంటి అధికారులు ఉండడం వల్లనే మండల సమావేశంలో ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు ఇలాంటి నివేదికలు తీసుకురావాలని మండల అధికారులకు ఎంపిపి ఆదేశాలు జారీ చేశారు.సర్వసభ్య సమావేశానికి గౌరవంగా ఉంటుందని ఆయన అన్నారు.అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఈ క్రాఫ్‌లో భాగంగా పొలాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటనమోదు చేయాలని ఎంపిపి నారాయణదాస్ వారికి సూచించారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సమస్యల పై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించకపోవడంతో సంబంధిత విద్యుత్ ఏఈ పై ఎంపిపి నారాయణదాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపిపి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు మీ దృష్టికి తీసుకువచ్చే సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని విద్యుత్ ఏఈకి సూచించారు.జగనన్న లేఔట్ కాలనీ వద్ద డంపింగ్‌యార్డు ఉండడం వల్ల ఇబ్బందికరంగా ఉందని డంపింగ్‌యార్డు మార్చాలని ఆ కాలనీవాసులు ఎంపిపి దృష్టికి తీసుకువెళ్లారు.ఆర్‌అండ్‌బీ జేఈ,వైద్యుడు వారి ప్రసంగాలు అయిపోయిన తరువాత సభ ముగియక ముందే వెళ్లిపోవడం జరుగుతుందన్నారు.అలాగే డిప్యూటీ తహసీల్దార్ సభ ప్రారంభమైన ఐదు పది నిమిషాలు మాత్రమే కూర్చొని వెళ్లిపోయారన్నారు.ఎంపిడివో సర్వసభ్య సమావేశంలో స్టేజి పైన ఎవరిని కూర్చోబెట్టాలో ప్రోటోకాల్ పాటించకుండా స్టేజి పైన ఎంపిపి,ఎంపిడివో,జెడ్పీటీసీ సభ్యులు మాత్రమే కూర్చోవాల్సిందిపోయి ఎంపిడివో ప్రోటోకాల్ పాటించలేదని ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు.ఎంపిడివో ప్రభుత్వ నియమనిబంధనలు పాటించకపోవడం పై ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు.ఎంపిపి మండల అధికారులకు మీ సమస్యలను మాకు తెలపండి మేం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తామని ఆయన అధికారులకు తెలియజేశారు.

# 'ఘనంగా తెలుగు భాషా దినోత్సవం ..'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం మన మాతృ భాష తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో మండల విద్యాధికారులు రాజయ్య, అబ్దుల్‌కలాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాడుక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. అనంతరం తెలుగు పండితులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వైవిఎస్ నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఉపాధ్యాయులు చెన్నకేశవులు, పిల్లా సుబ్బయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు కంబగిరిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు రమణయ్య, గురప్ప, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**ఆస్పరి,ఆగష్టు 29,ప్రభాతవార్త :** తీవ్ర వర్షాభావ దృశ్య ఆస్పరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య,సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆస్పరి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పంటపొలాలను సిపిఐ,రైతుసంఘం నాయకులు పరిశీలించారు. ఏపి రైతుసంఘం మండల అధ్యక్షులు ఉరుకుందప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకొర వర్షాలకు ఖరీఫ్ సీజన్‌లో వివిధ పంటలను రైతులు అప్పులు చేసి సాగు చేశారన్నారు. పంటలు సాగు చేసినప్పటి నుండి సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంటలన్నీ వాడుముఖం పట్టాయన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకి రూ.30వేల పంట నష్టపరిహారం ఇవ్వాలి,ఖరీఫ్‌లో రైతు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలు మొత్తం రద్దు చేయాలని,నష్టపోయిన రైతుల జాబితా నివేదికలు తయారు చేసి తక్షణమే ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు బ్రహ్మయ్య,ఉరుకుందప్ప,వెంకటేష్,రామన్న, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఈశ్వర్ పాల్గొన్నారు.

# పగిడ్యాల జెడ్పీపాఠశాలలో మేజర్ ధ్యాన్‌చంద్ ఘనంగా జయంతి వేడుకలు

**పగిడ్యాల, ఆగష్టు 29,ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాలలో మంగళవారం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పరష్కరించుకుని జాతీయక్రీడా దినోత్సవం, గిడుగు వేంకటరమామమూర్తి జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపాటాలకు పూలమాలలువేసి ఘనంగా జయంతివేడుకలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.మధుసూనరావు అధ్యక్షతన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల విద్యాశాఖాధికారి సుభాన్, విద్యాశాఖాధికారి -2,మురళీమోహన్‌రెడ్డి, ఎస్ఏరషీద్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణ, పిసి,రాగన్న,తెలుగు ఉపాధ్యాయులు కమలకుమారి,గ్రామ సర్పంచ్ పెరుమాల శేషన్న,గ్రామ పెద్దలు భాస్కరెడ్డి, నాగేశ్వరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు కోలాటాలు, పాటలు, పిరమిడ్, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకట్టుకున్నాయి. జెడ్పీటిసి పుల్యాల దివ్య క్రీడాపోటీలను ప్రారంభించారు. పాఠశాలసముదాయం పరిధిలోని పాఠశాలల ప్రధానోపధ్యాయులు, ఉపాధ్యాయులు, అయాపాఠశాలల విద్యారినీ,విద్యార్థులు,కోలాటాలు నేర్పిన గురువులు బి.శివ పాల్గొన్నారు.

# నిరుద్యోగులతో చెలగాటమా..

**మద్దికెర,ఆగష్టు 29,ప్రభాతవార్త :** ప్రభుత్వం నాలుగేళ్లు అయినా ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకుండ తూతూమంత్రంగా గ్రూప్-1,గ్రూప్-2 పోస్టులు విడుదల చేయడం విడ్డూరంగా ఉందని నిరుద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు మంగళ వీరేష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుదో ్యగులతో చెలగాటం ఆడుతుందన్నారు. గ్రూప్-1 పోస్టులు కేవలం 89,గ్రూప్-2 508 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఒక్క సచివాలయ నోటిఫికేషన్ తప్ప మరి ఏది పెద్దమొత్తంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప మరొకటి కాదన్నారు. పెద్దమొత్తంలో ఖాళీలు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున,దివాకర్, నరేష్,విష్ణు,మస్తాన్ తదితరులున్నారు.

# 3న టెంకాయల వేలంపాట

**హొళగుంద,ఆగష్టు 29,ప్రభాతవార్త :** సెప్టెంబరు 3వ తేదీన దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి ఆలయ ఆవరణలో టెంకాయల వేలంపాట దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు సోమప్ప, వీరనాగప్ప,రామప్ప,రామునాయక్, మంజునాయక్, సర్పంచ్ పార్వతమ్మ,నెరణికి తాండ సర్పంచ్ పార్వతిభాయ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలంపాటలో పాల్గొనే వారు రూ.5వేలు డిపాజిట్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కమిటీ సభ్యులను సంప్రదించాలన్నారు.

# విద్యార్థులకు మాతృభాష క్రీడలు ఎంతో

**బనగానపల్లె, ఆగష్టు29,ప్రభాతవార్త:** అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు జానకి అధ్య క్షతన మాతృభాష మరియు క్రీడల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు రాజునాయక్,రేణుకాదేవిలు మాట్లాడుతూ మాతృభాష గొప్పదనం విద్యార్థులకు వివరించారు.మాతృభాష అన్ని భాషలకు పట్టుకొమ్మలాంటిదని మాతృభాష లేనిదే ఏ భాష,ఏ విషయ పరిజ్ఞానం ఎవరికి సరిగా అంతుపట్టదని కనుక మాతృభాషకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు తెలిపారు.మాతృభాషలోనే ఎంతో మంది మేధావులు,ఎంతో మంది కవులు ఉన్నతస్థితికి వచ్చారని వారు కొనియాడారు.దేశ భాషలందు తెలుగులెస్స అని ఆనాటి మహారాజు శ్రీకృష్ణదేవరాయులు తెలియజేశారన్నారు.కనుక విద్యార్థులు మాతృభాషను క్షుణ్ణంగా నేర్చుకుని అన్ని సబ్జెక్టుల నందు విషయ పరిజ్ఞానాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవాలని వారు కోరారు. సీనియర్ ఉపాధ్యాయుడు బి.మాధవస్వామి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో మాతృభాష,క్రీడలు అత్యంత ప్రాముఖ్యమైనవని విద్యార్థులు వాటిలో ప్రతిభ కనబరిచి అత్యుతన్నత స్థాయికి చేరాలని ఆయన కోరారు.ఉపాధ్యాయులు లక్ష్మణమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డు వరకు మన తెలుగు ప్రాచుర్యం పొందిందని నాటు నాటు అనే పాటలో అనేక తెలుగు పదాలు,అర్థాలు తెనేటి విందుగా ఉన్నాయని కొనియాడారు.విద్యార్థులు మాతృభాష మరియు క్రీడల గురించి ఉపన్యాసాలు,పాటలు,కల్చరల్ యాక్టివిటిస్‌తో అలరించారు. అనంతరం అగస్త్య ఫౌండేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాముడు ఆధ్వర్యంలో టాటా పవర్,డోనర్ వెంకటరమణల ప్రోత్సాహంతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఇలాగే విద్యార్థులకు,పాఠశాలలకు అగస్త్య ఫౌండేషన్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలని పాఠశాల తరుపున అగస్త్య ఫౌండేషన్ వారికి ప్రధానోపా ధ్యాయురాలు జానకి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు స్వర్ణలత, ప్రసాద్‌రెడ్డి,ఖాద్రీ,బాలపుల్ల య్య,జరీనా బేగం,వరలక్ష్మి, ఓబులమ్మ, వెంకటయ్య,సాయి, రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీపీఎస్ పెన్షన్ విధానాన్ని అంగీకరించేదిలేదు

## - పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి - యూటీఎఫ్

**బనగానపల్లె,ఆగష్టు29,ప్రభాతవార్త:** బనగానపల్లె యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎన్.ప్రతాప్ అధ్యక్షతన యూటీఎఫ్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు వారం రోజుల్లో సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు మాట తప్పి ఏకపక్షంగా జీపీఎస్ అమలు చేయడానికి సిద్దపడుతున్నారన్నారు.పాత పెన్షన్ పునరుద్దరించాలని,జీపీఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేదిలేదన్నారు.ఉపాధ్యాయుల పై పనిఒత్తిడి తగ్గించాలని,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులందరి జీతాలు చెల్లించాలి.అంతేకాకుండా పీఎఫ్,ఏపీజీఎల్ఐ లోన్లు మరియు మెడికల్ బిల్లులు చెల్లించాలన్నారు.8వ తరగతి వరకు మాతృభాషలోనే విద్యాబోధన ఉండాలని,అలాగే 117జీవోను రద్దు చేయాలన్నారు.మున్సిపల్ ఉద్యోగుల,గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు.మోడల్ స్కూల్‌లో జరుగుతున్న ప్రమోషన్లు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సీఆర్పీలు,ఎంఐఎస్ కోఆర్డినేటర్లు,అకాడమిక్ ఇన్‌స్పెక్టర్లను రెగ్యులర్ చేయాలన్నారు.ఉపాధ్యాయులకు అన్ని రకాల యాప్‌ల నుండి విముక్తి కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,గౌరవాధ్యక్షులు వి.సుధాకర్,ఉపాధ్యాయులు సి.కృష్ణయ్య,జిల్లా ఆడిట్‌మెంబర్ యు.దస్తగిరి, జిల్లా కౌన్సిలర్లు ఎన్.సతీష్,కె.మల్లికార్జున,ఆర్థిక కార్యదర్శి ఎం.విజయ్‌కుమార్,కె.గోపాల్, ఎ.సి.సన్నన్న,వీరకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాష దినోత్సవం

## ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుతులు ప్రదానం

బనగానపల్లె,ఆగష్టు29,ప్రభాతవార్త: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.స్వర్ణలతదేవి ఆదేశాల మేరకు తెలుగుశాఖ ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్ణలతదేవి మాట్లాడుతూ ఒక జాతి నిలబడాలంటే ఆ జాతి సంస్కృతి భాషలే ప్రధామని అటువంటి తెలుగు భాష,తెలుగు సంస్కృతి నిలుపుకోవాలంటే ప్రతిఒక్కరు తెలుగుభాషకు సేవ చేయాలని ఆమె తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మద్దిలేటి,హరినాథ్ గౌడ్,తెలుగుశాఖాధిపతి డాక్టర్ సూర్యనారాయణరెడ్డిలు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతుల గారి జన్మదినాన్ని పురస్కరించుకుని మాతృభాష దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలుగుభాషను వ్యవహారిక భాషగా తీసుకురావడానికి ఎంతో మంది పండితులు,కవులు కృషి చేశారన్నారు.వారిలో గిడుగు రామ్మూర్తి పంతులు అలుపెరగని విధంగా తెలుగుభాషాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులను సన్మానించడం జరిగింది.అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు నిర్వహించారు.అలాగే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అధ్యాపకులు బడేసాహెబ్, సుధాకర్‌రెడ్డి, రామకృష్ణ, ఉమామహేశ్వరరెడ్డి, వరలక్ష్మి, కౌసల్యదేవి,రవికుమార్,వహీదా,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రహదారి పనులను ప్రారంభించిన శాప్ చైర్మన్, ఎంపీ

**మిడుతూరు, ఆగష్టు29, ప్రభాతవార్త ;** మండలంలోని రోళ్లపాడు గ్రామం నుంచి శ్రీ భరక సంజీవరాయ దేవాలయానికి వెళ్లే పూర్తయిన నూతన రహదారి పనులను ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డిలు ప్రారంభించారు. 35 లక్షలు ఎంపీనిధులతో మాజీ సర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి కృషితో ఈ రహదారి నిర్మాణణ పూర్తి అయ్యింది. ముందుగా ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, ఎంపీలను శ్రీబరక సంజీవరాయ దేవాలయ అర్చకులు, గ్రామస్తులు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు బాజాభజంత్రీలతో మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎంపీ రూ.35 లక్షల నిధులతో పూర్తి అయిన రహదారి పనులను శాప్ చైర్మన్, ఎంపీలు సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం వారు శ్రీ భరక సంజీవయ్యస్వామిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎంపీ, శాప్ చైర్మన్ సహకారంతో రహదారి పనులు పూర్తి చేయగలమని, దీంతో దేవాలయానికి వచ్చే భక్తులకు, పొలాలకు వెళ్లే రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. భవిష్యత్‌లో వారి సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధికి పాడుపడతానని మాజీ సర్పంచ్ చెప్పారు.జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదలనాగతులసిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వా చిన్నమల్లారెడ్డి, రోళ్లపాడు సర్పంచ్ స్వామిరెడ్డి, దేవాలయ చైర్మన్ మురళీధర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మల్లు శివ నాగిరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగుబాష దినోత్సవం

**బండిఆత్మకూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త:** వ్యవహారిక భాషోద్యమ నేత బహుముఖ ప్రజ్ఞశాలి గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సందర ్భంగా బండిఆత్మకూరు జడ్పీ పాఠశాల యందు జాతీయ క్రీడా, తెలుగుబాష దినోత ్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు వెంకటరామ్మూర్తిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా వ్యాసరచన, గేయ రచన, వక్తృత్వపు పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర ్భంగా జడ్పీ ఉన ్నత పాఠశాల ప్రధానోపాధ ్యయురాలు నూర్జహాన్ ప్రతి ఏడాది ఆగష్టులో తెలుగుబాష దినోత ్సవాన్ని జరుపుకుంటామని విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవహారిక బాష ఉద్యమానికి మూలపురుషుడు గిడుగు వెంకటరాంమూర్తి

**నంద్యాల క్రైం, ఆగష్టు 29, ప్రభాతవార్త:** వ్యవహారిక బాషా ఉద్యమానికి మూలపురుషుడు అచ్చతెలుగు పిచ్చరపిడుగు వెంకటరాంమూర్తి అని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గిడుగు వెంకటరాంమూర్తి జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత ్సరం ఆగష్టు 29న తెలుగుబాష దినోత ్సవాన్ని జరుపుకుంటున్నామని దీనికి కారణంగా గ్రాంధిక బాషను పండితుల వద్ద నుండి పామార జనాలకు తెరివేసేదిశగా నిరంతరం కృషిచేసిన తెలుగుబాష భాషోద్యమ స్ఫూర్తిదాత గిడుగు వెంకటరాంమూర్తి అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగుబాష దినోత ్సవంగా జరిగించడం జరుగుతుందన్నారు. ఈసందర ్భంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గత వారం రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు తెలుగుబాష దినోత ్సవాన్ని గుర్తించడం జరిగింది. తెలుగుబాష గొప్పతనాన్ని నలుదిశల వ్యాప్తి చేసిన గిడుగు రాంమూర్తిని ఆయన కొనియాడారు. తెలుగుబాష అభివృద్ధికి ఆయన చేసిన అహరి ్నశలని తెలిపారు. జాతి ప్రతిష్టలో వ్యవహారిక బాష ప్రధానపాత్ర వహిస్తుందని దానికి రూపకల్పన చేసిన గిడుగు శ్రీరాంమూర్తి పంతులని తెలిపారు. మనకు మనతల్లిదండ్రులకు నేర్పినటువంటి మాతృబాషపై మక్కువ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఎస్పీ కోరారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జి వెంకటరాముడు, ఎస్బీడిఎస్పీ జె సంతోష్, ఏఓ నిజాముద్దిన్, ఆర్ఐ సుధాకర్, సిఐలు, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# నీలగిరి ప్లాంటేషన్‌లో వృక్షాలు నరికివేత

## –అటవీ అధికారుల నిర్లక్ష్యం



**నంద్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త:** అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీలగిరి ప్లాంటేషన్‌లో వృక్షాలు నరికివేతకు గురయ్యాయి. నంద్యాల జిల్లా రుద్రవరం రేంజ్ పరిధిలోని అప్పనపల్లెగ్రామ సమీపంలో తెలుగుగంగ ప్రధాన కాల్వ వద్ద కొందరు వ్యక్తులు ఏపుగా పెరిగిన నీలగిరి వృక్షాలను నరికి దుంగలుగా చేసి అలాగే వదలివేశారు. రాత్రి సమయాల్లో వాటిని తీసుకుపోయేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకున్నారు. పలుమార్లు ఆ వృక్షాలను అక్రమంగా నరికి తరలించుకువెళ్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ సంరక్షణలో భాగంగా ప్లాంటేషన్‌లోని నీలగిరి వృక్షాలు నరికివేతకు గురికాకుండా కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో, నిద్రమత్తులో జోగుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఈప్లాంటేషన్‌ల నరికివేతకు గురవుతున్నాయి. నిర్లక్ష్యంగావ్యవహరించిన అటవీశాఖ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కొన్ని సంవత ్సరాలుగా నీలగిరి వృక్షాలు పెంచుకున్నామని అవి అంతరించిపోకుండా కాపాడాల్సిన అధికారులే చూసి చూడనట్లు వ్యవహారించడంతో అటవీసంరక్షణ బాధ్యత గాలికి వదిలేశారని పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీలో గిడుగు రాంమూర్తి జయంతి వేడుకలు

**నంద్యాల టెక్కె, ఆగష్టు 29, ప్రభాతవార్త:** దేశబాష లందు తెలుగులెస్సా అని శ్రీకృష్ణ దేవరాయులు పలికిన మాటలను నిజం చేస్తున నంద్యాల ఆర్టీసి డిపో నందు గిడుగు వెంకటర శ్రీరాంమూర్తి జయంతి సందర్భంగా తెలుగుబాష దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిపో మేనేజరు గంగాదర్‌రావు, అసిస్టెంటు మేనేజరు మద్దిలేటి నాయుడుల అధ్వర్యంలో తెలుగు కవి హయగ్రీవాచారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాడు ప్రతి విద్యార్థి ఇంగ్లీషుపై మక్కువ చూపడం తగదని తెలుగుబాషలో ఉన్న మాధుర్యాన్ని మరిచిపోకూడదన్నారు. డిగ్రీలో కూడ విద్యార్థులు తెలుగులోనే చదువుకొని ఉన్నతాధికారులుగా పదోన్నతులు సాధించారనని ఐఎఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్‌లకు కూడ సెలెక్టు అయిన సందర్భాలు ఉన్నాయన్నారు. తెలుగు బాష మాతృబాష అని దానిని మరిచిపోకూడదని తెలిపారు. ఈసందర్భంగా తెలుగుబాషపై ఉన్న మక్కువతో పాటలు, పద్యాలు, కవితలు, కథలు వినిపించారు. ఈసందర్భంగా తెలుగుకవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుబాషలో ప్రావీణ్యతను పెంపొందించుకోవాలి

**నంద్యాల సిటి, ఆగష్టు 29, ప్రభాతవార్త:** తెలుగుబాషలో విద్యార్థులు ప్రావీణ్యతను సాధించాలని గురురాజ ఇంగ్లీషుమీడియం పాఠశాల షెక్షావలిరెడ్డి తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో ఉన్న గురురాజ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో తెలుగుబాష దినోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెలుగుబాష పితామహుడు గిగుడు వెంకట రాంమూర్తి పంతులు జయంతి సందర్భంగా ప్రతి సంవత ్సరం తెలుగుబాష దినోత ్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు భాషాభివృద్దిని సృజనాత్మకతను వెలికితీయడానికి పాఠశాలలో లేఖారచన, కవితా రచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలను అందజేశారు. తరువాత డైరెక్టరు షెక్షావలిరెడ్డి,రామాయణం, భాగవతం, పంచతంత్రం, విద్యార్థి కల్పవృక్షం పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి వందన సమర్పణ కార ్యక్రమం నిర్వహించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**నంద్యాల సిటి, ఆగష్టు 29, ప్రభాతవార్త:** విద్యార్థులకు క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని గురురాజ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ షెక్షావలి రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని గురురాజ ఇంగ్లీషుమీడియం హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత ్సవం వేడుకలు నిర్వహించారు.ఇందులో భాగంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా షెక్షావలి రెడ్డి మాట్లాడుతూ హాకీ క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి భారతదేశ ప్రతిష్టను ప్రపంచమంతా వెలుగెత్తి చాటారన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే విద్యతో పాటు క్రీడల్లో కూడ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో పతకాలు సాధిం చాలన్నారు. ఇందుకోసం పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ వున్న వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. 2022-23 విద్యాసంవత ్సరంలో పాఠశాల క్రీడల్లో జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సన్మానించి మెమోంటోలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు నిరంజన్‌రెడ్డి, ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏపీరెడ్డి, నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంటు ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్బరావు, తిరుపతిరెడ్డి, భరత్‌రెడ్డి, పెద్దిరాజు, కృష్ణ, పుల్లయ్య, మహిళా వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిడుగును స్మరించుకుందాం..

## :- అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ

**పత్తికొండ,ఆగష్టు 29,ప్రభాతవార్త :** గిడుగు వెంకట రామమూర్తిని స్మరించుకుందామని అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలో ఉన్న శాంతిటాలెంట్ స్కూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి అధ్యక్షతన అరసం ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ,డాక్టర్ లక్ష్మణస్వామిలు వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేడు మన పాఠ్యాంశాలను వ్యవహారిక భాషలో భోదిస్తున్నామంటే అందుకు కృషి చేసిన మహనీయులు గిడుగు రామమూర్తి అని అందుకే ఆయనను నేడు స్మరించుకోవాలన్నారు. వ్యవహారిక భాషలో విద్యాభోదన జరగడానికి,మాతృభాషలో విషయాన్ని సులభంగా అర్థం చేసుకుంటారని నాడు గట్టిగా పట్టుబట్టి ఉద్యమాన్ని నడిపించి సాధించిన గిడుగు చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు తెలుగు భాష గొప్పతనాన్ని గురించి చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నాగరాజు,హమీద్, రహంతుల్లా,ఈశ్వరి,విజయభారతి,మహబూబ్‌బి,షమీమ్,శాంతి,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశాన్ని కాపాడండి..రాష్ట్రాన్ని రక్షించండి.. బస్సుయాత్రను జయప్రదం చేయండి

**దేవనకొండ,ఆగష్టు 29,ప్రభాతవార్త :** దేశాన్ని కాపాడండి..రాష్ట్రాన్ని రక్షించండి..అంటూ సిపిఐ రాష్ట్ర పార్టీ చేపట్టిన బస్సుయాత్రను జయప్రదం చేయాలని మంగళవారం దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్‌లో సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు నేతృత్వంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక టర్నింగ్ బస్టాండ్ కూడలిలో ఉన్న ప్రజల వద్దకు వెళ్లి వాహనదారులకు,అంగళ్ల దగ్గర ఉన్న వారికి, కార్మికులకు, మార్కెట్ దగ్గరికి వెళ్లి రైతులు,కూలీలకు కరపత్రాలు పంచి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నరసరావు మాట్లాడుతూ దేశాన్ని కాపాడండి,రాష్ట్రాన్ని రక్షించండి అనే నినాదంతో విశాఖపట్నం నుండి తిరుపతి వరకు ఈ నెల 17 నుండి సెప్టెంబరు 8వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన ఈ బస్సుయాత్ర సెప్టెంబరు 2న ఆలూరుకు చేరుకుంటుందని ఈ బస్సుయాత్రను ప్రజలు,ప్రజాసంఘాల నాయకులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు దస్తగిరి,గోపాల్,రమేష్,వెంకటేష్,మునిస్వామి,జనార్థన్,గంగన్న, మహేష్,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బడేసాహెబ్,రాఘవేంద్ర,చిన్న ఉస్మాన్,రామ్‌లక్ష్మణ్,వెంకటేష్,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి మహిళ మృతి

**నందవరం, ఆగష్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో పురుగుల మందు తాగి మహిళ మృతిచెందినట్లు సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ తిమ్మయ్యలు తెలిపారు. వీరభద్ర రేణుక తండ్రి మాల పరమేష్ తెలిపిన వివరాల మేరకు తన కూతురిని కలుగొట్ల గ్రామానికి చెందిన రవితో వివాహం అయిందని వారికి ఇద్దరు కొడుకుల సంతానం ఉందన్నారు. గత రెండు సంవత ్సరాల క్రితం రవి అనారోగ్యంతో మరణించాడు. భర్త మరణించినప్పటి నుండి మానసికంగా రేణుక కృంగిపోతూ మంగళవారం ఉదయం స్నానపు గదిలో పురుగుల మందు తాగి మతిస్థిమితం కోల్పోయారని దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిసు ్తండగా మార్గమధ్యలో మరణించినట్లు ప్రభుత్వ వైద్యాధికారులు తెలిపారు. రేణుక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇసుక మాఫియాకు కొమ్ముకాస్తున్న అధికారులు

:- టిడిపి మాజీ ఇంచార్జ్ ఆది గుడిసె కృష్ణమ్మ



**ఆదోని,ఆగస్టు 29,ప్ర భాతవార్త :** రాష్ట్రంలో జరుగుతున్న ఇసుకదో పిడికి సంబంధించి నారా చంద్రబాబునా యుడు సంధించిన ప్ర శ్నలకు ఇసుకాసురుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎందుకు సమాధానం చెప్పడం లేదని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ జయప్రకాష్ పవర్ వెంచర్స్ సంస్థ క్వార్టర్లీ ఫైనాన్షియల్ ఆడిట్ రిపోర్టులపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలతో తమకేం సంబంధం లేదని, ఊరూ,పేరులేని మరో పార్టీకి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చామని ఈ విషయం ఏపి ప్రభుత్వానికి కూడా తెలుసంటున్న జేపి వెంచర్స్ సంస్థ రిపోర్టులపై ఇసుకాసురుడు నోరు విప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సబ్ కాంట్రాక్టర్ల వివరాలు అన్ని తెలుసని, సదరు సబ్ కాంట్రాక్టర్ ప్రభుత్వానికి జూన్ 30,2023నాటికి రూ.302.45కోట్లు బకాయి పెట్టాడంటున్న జేపి పవర్ వెంచర్స్ రిపోర్టులోని సమాచారంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కృష్ణమ్మ అన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు



**నందవరం, ఆగష్టు 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతులు లేకుండా తుంగభద్ర నదిలో అక్రమ ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను ఎస్ఐ పి తిమ్మయ్య మంగళవారం పట్టుకున్నారు. మండల పరిధిలోని నాగులదిన్నె చివరిలో తుంగభద్ర నది దగ్గర అక్రమ ఇసుక తోలుతున్న మాదిగ ఆరె కంటే చిన్నబాబు, బోయ శ్రీనివాసులు, తెలుగు రామకృష్ణ, కురువ తిరుమలేష్, బోయ వీరేష్, కురువ లింగప్ప, కురువ రవి, ఐదు ట్రాక్టర్లపై కేసు నమోదుచేశామని వెల్లడించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా, ఇతర రాష్ట్రాల మద్యం అమ్మడం నిషేధమని అట్టివారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులు, పోలీసులు, సోమశేఖర్, నాగరాజ్, హనుమంతు, వీరేష్ తదితరులు పాల్గొనా న్నరు.

## దస్తావేజులేఖరుల పెన్ డౌన్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ 2.0 పై నిరసన

**కర్నూలు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ 2.0పై రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు నిరసన తెలియజేస్తున్నారు. ఆ మేరకు బుధవారం, గురువారం రెండు రోజులపాటు పెన్‌డౌన్ చేపట్టి తమ నిరసన తెలియజేయనున్నారు. కర్నూలు నగరంలో మంగళవారం దస్తావేజు లేఖరుల సమావేశం జరిగింది. అందులో ఏపీ స్టేట్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీతో పాటు రెహమాన్, మస్తాన్ సాహెబ్, లోక్నాథ్ రెడ్డి, హనుమంతరావు, మహమ్మద్ రసూల్, చందు చంద్రశేఖర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు కార్డు ప్రైమ్ 2.0 ను తీవ్రంగా వ్యతిరేఖించారు. ఇలాంటి సాఫ్ట్‌వేర్‌లు తీసుకురావడంతో దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్నారు. ముఖ్యంగా డాక్యుమెంట్లు ఎవరికి వారు తయారు చేసుకుంటే అందులో సరైన వెరిఫికేషన్ ఉండదన్నారు. సొంతంగా డాక్యుమెంట్ తయారు చేసుకుని సబ్‌రిజిస్టర్ వద్దకు వెళ్తే ఆయన వెరిఫికేషన్ లేకుండానే పూర్తి చేయాల్సి వస్తుందన్నారు. అదే డాక్యుమెంట్ రైటర్ డాక్యుమెంట్ను సిద్ధం చేస్తే అందులో లోపాలకు ఆస్తులకు సంబంధించిన ఇతర వివాదాలకు బాధ్యత వహిస్తారు కావున తప్పులు జరిగే అవకాశం లేదన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తాము ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నామని వారు వివరించారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకుగాను బుధవారం గురువారం పెన్డౌన్ కార్యక్రమం చేపడుతున్నామని ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని వారు కోరారు.

## 10వతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే ప్రవేట్ విద్యార్థులకు పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదల

**నంద్యాల విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్త:** గత ఏడాది పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఎస్ఎస్‌సి పరీక్షల బోర్డు డైరెక్టరు దేవేందర్‌రెడ్డి ప్రతే ్యక ఉత్తర్వులు మంగళవారం జారీచేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గత ఏడాది ఫెయిల్ అయిన విద్యార్థులు మూడు సబ్జెక్టులు పోయిన వారికి రూ.125లు, మూడు సబ్జెక్టుల లోపువారికి రూ.110లు ఫీజులు చెల్లించాలి. అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 10 లోపల చెల్లించాలి.రూ.50ల అపరాధ రుసుంతో సెప్టెంబరు 16 నుంచి 20వ తేది వరుకు, రూ.200ల అపరాధ రుసుంతో సెప్టెంబరు 21 నుంచి 25 వరకు, రూ.500ల అపరాధ రుసుంతో సెప్టెంబరు 26 నుంచి 30 వరకు చెలి ంచాలి. ఫీజులను బోర్డు అఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్ అన్‌లైన్‌లో సిఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లించాలి. బ్యాంకు చలానాలు అంగీకరించబడవు. అయా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు విషయాన్ని తెలపరిచి అన్‌లైన్‌లో పరీక్ష ఫీజులు చెల్లించేందుకు విద్యార్థులు వెంటనే చర్యలు చేపట్టాలని అందుకు డిఇఓలు, డిప్యూటి డిఇఓలు, ఎంఇఓలు వెంటనే నిబంధ ్రనల మేరకు చెల్లించాలన్నారు.

# అవుట్ డోర్ స్టేడియం అభివృద్ధికి ఎంపీ నిధులు

### పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చంద్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ డా.సంజీవ్

**కర్నూలు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** అవుట్ డోర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చంద్ కాంస్య విగ్రహాన్ని కర్నూలు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ సంజీవ్ కుమార్ ఆవిష్కరించారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చంద్ గారి 117వ జన్మదినాన్ని పురస్కరించుకొని 27వ అంతర్జాతీయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఇదే రోజు మన కర్నూల్ లోని అవుట్ డోర్ స్టేడియంలో పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చాంద్ కాంస్య విగ్రహాన్ని కూడా ఆవిష్కరించుకున్నామన్నారు. అదే విధంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెల 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని ఈరోజు మనందరం క్రీడాకారులను గౌరవించుకోవాలన్నారు. కర్నూల్ లోని అవుట్ డోర్ స్టేడియంలో బహుళ వ్యాయామం కోసం ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మరియు సెట్కుర్ సీఈఓ రమణకు అందజేయడం జరిగిందన్నారు. కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చాంద్ ఒలంపిక్ గేమ్స్ లో మూడుసార్లు మెడల్స్ సాధించారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత కూడా ముందుకు సాగాలన్నారు. ఏ తరంలోనైనా పోటీ ఉంటుందని ఆ పోటీని అధిగమించినప్పుడే మనం గుర్తింపగలుగుతామన్నారు.



అలాంటి వారి నుండి నేర్చుకోవలసినది చాలా ఉంటుందన్నారు. ఏ సమస్య వచ్చిన ధృడ సంకల్పంతో ముందుకు సాగితేనే మహానుభావులు అవుతారన్నారు. యువత అందరూ క్రీడల్లో రాణించాలన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మరియు సెట్కుర్ సీఈవో రమణ మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఈ రోజు ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవము జరుపడం జరిగినది. అదే విధంగా పద్మభూషణ్ మేజర్ ధ్యాన్ చంద్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కూడ జరిగిందని, అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్య మరియు జాతీయ స్థాయిలో విజేతలు నిలిచిన ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను సన్మానించడం జరిగిందన్నారు. వెంకట రమణ కాలనీలో ఉన్న స్థలంలో షటిల్ కోర్ట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని, క్రీడలకు సంబంధించి అనేక కార్యక్రమాలను జరపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలోని సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి, క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులను శాలువులతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక సిద్ధారెడ్డి, కెవి సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కెవి.సుబ్బారెడ్డి, తెలుగు టీవీ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, కార్పొరేటర్ శ్వేతా రెడ్డి, డిఎస్ఏ శ్రీనివాసరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అటల్ పెన్షన్ యోజనలో జిల్లా ప్రథమ స్థానం

- త్వరలో దేవనకొండ, గోనెగండ్ల, పెండేకల్లులలో బ్యాంకులు ప్రారంభం
- జిల్లా అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వాములు కావాలి
- కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ



**కర్నూలు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** అటల్ పెన్షన్ యోజన పథకానికి 53,913 మంది లబ్ధిదారులని చేర్పించడం ద్వారా కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సాధించిందని భార్గవ తేజ తెలిపారు. జిల్లాలో బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని కర్నూల్ మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ బ్యాంక్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ లోని మినీ మీటింగ్ హాల్లో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ అధ్యక్షతన జిల్లా బ్యాంక్ అధికారులతో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్టిక్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని అందుకు సంబంధించిన అర్హత పొందిన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు.. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రవేశపెట్టిన జగనన్న తోడు, జగనన్న బడుగు వికాసం, పీఎంఈజీపి, పీఎంఎంవై, స్టాండప్ ఇండియా, పథకాల సంబంధించి అర్హత ఉన్నవారికి యువ పారిశ్రామికవేత్తలు ఔత్సాహిక పారిశ్రామికవేతలకు లబ్ది చేకూర్చేలా అవకాశం కల్పించాలని తెలియజేశారు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు వెంటనే మార్ట్‌గేజ్ డాక్యుమెంట్ సదుపాయం ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కమిషనర్ కోరారు. కెనరా బ్యాంక్ వారి సహకారంతో సెల్ ఫోన్ రిపేర్లు సర్వీసు, ఫోటోగ్రఫీ ,వీడియోగ్రఫీ ,ద్విచక్ర వాహనాల రిపేరు, మోటార్ వైన్డింగ్ ,సీసీటీవీ సర్వీసింగ్ మొదలగు శిక్షణ కార్యక్రమాలు పొందిన యువత వారు ఇచ్చు సర్టిఫికెట్లను బ్యాంకుకు సమర్పించి వారి చేత రుణాలు పొంది స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ చంద్ర రావు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికానికి సంబంధించి ?4,550.92 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగానికి 2739.58 కోట్లు మంజూరు చేసినట్లు, ఇది మొత్తం ఆర్థిక సంవత్సరానికి 40.33 శాతం గా ఉంది అని తెలియజేశారు. ఇందులో పంట రుణాలకు సంబంధించి 2050.24 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలియజేశారు మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ కు నిర్దేశించిన 2082.59 కోట్ల లక్ష్యానికి గానున 806.96 కోట్లు మంజూరు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగానికి సంబంధించి 3641.72 కోట్లు మంజూరు చేసినట్లు ఇది నిర్దేశించిన లక్ష్యానికి 36.20%గా ఉంది అని తెలియజేశారు. రాబోయే మూడు త్రైమాసికాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా బ్యాంకు అధికారులకు లీడ్ బ్యాంకు మేనేజర్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న తోడు పథకాన్ని జిల్లావ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ తెలియజేశారు.పెండింగ్లో ఉన్న పీఎం స్వా నిధి, మరియు టిడ్కో రుణాలు త్వరగా పూర్తి చేయాలని బ్యాంకర్లను కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులను మంజూరు చేశామని, జిల్లాలో ఉన్న బ్యాంకు అధికారులు సిసిఆర్సి కార్డులు ఉన్న రైతులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ ఏపీ రావు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ ఆఫీసర్ నాగప్రవీణ్, వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు మరియు అన్ని బ్యాంకుల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వడ్లరామాపురం గ్రామ ప్రజలు డంప్‌యార్డుపై నిరసన

రోడ్డు ప్రమాదాలకు నిలయంగా డంపుయార్డు

రాత్రివేళ సమయంలో కుక్కల బెడద నుంచి భయాందోళన



**ఆత్మకూరు ఆగష్టు29,ప్రభాతవార్త:** మున్సిపాలిటి పరిధిలో నెలకొన్న డంపుయార్డు సమస్యపై రోజు రోజుకు తీవ్రమైన ఉద్రిత్తత చోటు చేసుకుంటుంది. మంగళవారం వడ్లరామాపురం గ్రామ ప్రజలు సాయంత్రం 6గంటల సమయం నుంచి 8 గంటల వరకు రోడ్డుపై పడుకోని పెద్ద ఎత్తున్న డంప్‌యార్డు తొలగించాలని నిరసన చేపట్టారు. గ్రామ ప్రజలకు టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణుల సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్లరామాపురం గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాత్రివేళ సమయంలో రోడ్డు ప్రమాదాలకు నిలయంగా డంపుయార్డు మారి ందన్నారు. వడ్లరామాపురం గ్రామానికి వెళ్లే క్రమంలో కుక్కల బెడద నుంచి భయాం దోళన చెందుతున్నామని తెలిపారు. ప్రతిరోజు గ్రామానికి వెళ్లే సమయంలో బైక్ వెంటా కర్రలను తీసుకోని వెళ్లక తప్పడం లేదన్నారు. ఆత్మకూరు వడ్లరామాపురం గ్రామాలకు మధ్యలో ఈ దంపు యార్డు ఏర్పాటు చేయడం సరైంది కాదని గ్రామ ప్రజలు అగ్రహాం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ డంపుయార్డుపై మున్సిపల్ అధికారులు సరైన విదంగా సమస్యను పరిష్కరించకపోతే గ్రామస్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్ర మాలు చేపడుతామని గ్రామానికి చెందిన యువ నాయకుడు చిన్న తెలిపారు. వీరితో పా టు గ్రామస్తులు ఎస్సీఎస్టీబిసి మైనార్టీ కాలనీల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి రోడ్డుకు ఇరువైపుల ట్రాక్టరులు, బండ్లు నిలిపివేయడంతో ట్రాఫిక్ అంతరాయడం ఏర్పడింది.

## ప్రతిఒక్కరూ ధ్యాన్‌చంద్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి ; ఎమ్మెల్సీ, డీయస్పీ

- పద్మభూషణ్ అవార్డు గ్రీహీత, హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ విగ్రహావిష్కరణ



**ఆదోనిటౌన్, ఆగస్టు29, ప్రభాతవార్త ;** విద్యార్థులు, క్రీడాకారులు పద్మభూషణ్ అవార్డు గ్రీహీత, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, డీయస్పీ శివనారాయణస్వామి, ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు మనోజ్‌కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు విట్టా రమేష్ సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ క్రీడా మైదానంలో ఏపీపీఈటీ అండ్ పీడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పద్మభూషణ్ గ్రీహీత, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్‌విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ ఉత్తరప్రదేశ్‌లోని అణగారిన కుటుంబంలో జన్మించారని, ఆయన పేరు ధ్యాన్‌సింగ్‌గా ఉండేదన్నారు. పౌర్ణమి రోజున ప్రత్యేకంగా ఆడుతుండడంతో స్నేహితులు చాంద్ అని పిలవడంతో ధ్యాన్‌చంద్ అని పేరు వచ్చిందన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో ఆదోనికి జాతీయస్థాయిలో పేరు, ప్రఖ్యాతలు తెచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. నాలుగుసార్లు జరిగిన ఒలంపిక్ క్రీడల్లో భారతదేశనికి పతకాలను సాధించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కిందన్నారు. ఓటమి ఎరుగని హాకీ క్రీడాకారుడిగా పేరు గాంచాడన్నారు. హిట్లర్ తన తరపున ఆడాలని ఆదేశించినా వినకుండా భారతదేశం తరపున ఆడి వరుస విజయాలు సాధించాడన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నరసింహరాజు, నరసింహులు మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయుల ఐక్యత, దాతల సహకారంతో రాయలసీమలో ఆదోని పట్టణంలో ధ్యాన్‌చంద్ విగ్రహం ఆవిష్కరించడం మొట్టమొదటిదని చెప్పారు. ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని తమవంతుగా విద్యార్థులను ఆయన మాదిరిగా తయారుచేసేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆనంద్, వెంకటేష్, షాబీర్, ముజాహిద్దీన్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం ; సెబ్ సీఐ

- కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**ఆదోనిటౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త ;** అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని సెబ్ సీఐ హరికృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం అక్రమంగా కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు చెప్పారు. పట్టణంలోని ధణాపురం క్రాస్ రోడ్డు వద్ద ఆదోని పట్టణానికి చెందిన అమరావతి అంజి, బోయ వినోద్‌లు మోటార్ సైకిల్‌పై 15 బాక్సుల ఓసీ డీలక్స్ విస్కీ కర్నాటక మద్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రాపర్టీని స్వాధీనం చేసుకుని, బైకును సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సదరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించామన్నారు. ఎప్పటికప్పుడు అక్రమంగా మద్యం సరఫరాగాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం సరఫరా జరగకుండా గట్టి నిఘా ఉంచామన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, పీసీలు శ్రీనివాస్, రోహిన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు - మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్,ఆగస్టు29,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మంగళవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేలు,నాయకులు సహజవనరులైన ఇసుక అక్రమంగా తవ్వి ప్రజలకు ఉచితంగా చెందాల్సిన ఇసుకను రూ.5వేలు నుంచి రూ.6వేలకు అమ్ముతూ పేద ప్రజలను పీడిస్తున్నారని ఈ వైసీపీ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు.గతంలో తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో రూ.1500 నుండి రూ.2000లకు ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచితే,నేడు ఈ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు జరిపి ఆదాయమే పరమావధిగా భావించి సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా ఇష్టమొచ్చినట్లు ధరలను పెంచి దాదాపు 25కులవృత్తుల వారి పై ఆదాయానికి గండికొట్టి వారిని ఇబ్బందులకు గురిచేస్తున ్నరన్నారు. 1.5మీటర్లు వరకు మాత్రమే లోతు తవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికి వాటిని ఉల్లంఘించి వారికి కావాల్సిన మేరకు తవ్వకాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న ఈ వైసీపీ ఎమ్మెల్యేలు,నాయకులు గజదొంగలన్నారు.అలాగే ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఇసుకను ప్రైవేట్ పరంచేసి ధనార్జననే ధ్ ్యయంగా పేద ప్రజలను పట్టిపీడిస్తున్నా ఈ వైసీపీ ప్రభుత్వం పై మొదటి నుంచి టీడీపీ పోరాటం చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు.అంతేకాకుండా ప్రైవేట్ కంపెనీలకు లీజుకు ఇచ్చిన సమయం ముగిసినప్పటికి నేటికి దొంగ బిల్లుల పై ఇసుకను రవాణా చేస్తూ ఇసుక మాఫియాగా ఈ వైసీపీ ఎమ్మెల్యేలు తయారయన్నారు.అనంతరం బనగానపల్లె నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు బాజీ చౌదరి,స్తానిక టీడీపీ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి ,కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి,పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,లాయర్ నాగేంద్రారెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టిప్‌టాప్ కలాం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు మన ప్రభుత్వం



**నందికొట్కూరు,ఆగష్టు 29,ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారు తమ సమస్యలు వినించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరులో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తు ఇంకా ఎవరికైన ప్రభుత్వ పథకాలు అందని వారు ఉంటే పరిష్కారించేందుకు ఇది అవకాశమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేశారని కావున ఆయనకు అందరు అండగా నిలవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుల్లయ్యయాదవ్, యం.డి.ఓ. శోభారాణి, వైకాపా నాయకులు ఉదయ్‌కిరణ్‌రెడ్డి, మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, ఇనయాతుల్లా, బిజినవేముల మహేష్, సగినేల ఉశేనయ్య, శాతనకోట వేంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి

- రెండోరోజు గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి,ఆగస్టు 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాతన గ్రామంలో రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు స్థానిక వైసిపి నేతలు మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి,సర్పంచ్ రాచప్ప,ఎంపిటిసి శ్రీదేవి,ఎస్‌సి సెల్ నాయకుడు అలారుదిన్నె భాస్కర్,ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు,సీనియర్ మేటీ సురేష్,విద్యాకమిటీ చైర్మన్ కోదండరాముడులు బాణసంచా కాల్చి శాలువాలు కప్పి గజమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను వింటూ,ప్రజలకు ప్రభుత్వం అందించిన లబ్దిని వివరిస్తూ ముందుకు కదలారు. 2024ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. పత్తికొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మొక్కవోని దీక్షతో అలుపెరుగని పోరాటంతో యుద్దానికి వెళ్లిన సైనికుల్లా 300రోజులు 78సచివాలయాలు, 80,451గడపలకు వెళ్లి వారి సమస్యలను విని,వాటికి పరిష్కార మార్గం చూపి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 300రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి తనవెంట నడిచిన నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలంటరీలు ప్రతిఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ కన్వీనర్ హనుమంతు, వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,నాగభూషణంరెడ్డి,గుంతా రఘు, రాంపల్లి సర్పంచ్ మణీంద్ర,రాతన బసవరాజు,జొన్నగిరి సుధాకర్,దివాకర్,చెన్నంపల్లి సుభాన్,రంజాని,ముక్కెళ్ల గిడ్డయ్య,వెంకటేష్,లక్ష్మణస్వామి,చిరంజీవితో పాటు ఆయా శాఖల అధికారులు,మరింతమంది వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘ చర్చ : ఎమ్మెల్యే గంగుల



**ఆళ్లగడ్డ, ఆగష్టు 29, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మంగళవారం ఆళ్లగడ్డ మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టరు మనజీర్ జిలాని సమూన్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష, ఏపీ జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,విజయా డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్, ఆర్డీఓ శ్రీనివాసులు పలు శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.ఈసందర ్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టరు, ఉప ముఖ్యమంత్రి, ఏపీ జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సమక్షంలో సుదీర్ఘంగా చరి ్చంచారు. సమావేశంలో మండలాధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఆళ్లగడ్డ టౌన్ కౌన్సిలర్లు, ఆళ్లగడ్డ నియోజకవర్గస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



**నందికొట్కూరు,ఆగష్టు 29,ప్రభాతవార్త:** ప్రతి క్రీడాకారుడు హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్లోక సిబిఎస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా బైరెడ్డి సిద్దార్థరెడ్డి మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి పురస్కారించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవం సంధర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతు విద్యార్థికి చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే అవసరమని కావున విద్యార్థులు తప్పని సరిగా క్రీడారంగంలో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. సర్టిఫికెట్లు ఉపయోగపడుతాయని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, కరస్పాండెంట్ డా.జె.శ్రీనువాసరెడ్డి, డైరెక్టర్లు కవిత, శ్రీదేవిరెడ్డి, బసిరెడ్డి డిగ్రీ కళాశాల డైరెక్టర్ రమేష్‌రెడ్డి, శ్రీనంది జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యా బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.